WWW.EPAPER.MAHAADAILY.COM

Follow: @ANNTELUGU

# మహా పత్రిక

ఖమ్మం

13-04-2025

భద్రాద్రి కొత్తగూడెం



## ఘనంగా పూర్ణాహుతి

- భద్రాద్రిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు
- నేటినుండి నిత్య కళ్యాణం ప్రారంభం



**మహా, భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 30 విశ్వావసు సంవత్సరం ఉగాది రోజు ప్రారంభం అయిన శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయు. బ్రహ్మోత్సవాలు చివరి రోజు ఉదయం చక్ర తీర్థం, సాయంత్రం 6 గంటలకు ఘనంగా పూర్ణాహుతి జరిపారు.

02

## చెట్ల తండ్రికి కన్నీటి వీడ్కోలు..!

03





### వనంలో వెలసిన వనరాజు ఇకలేరు

- కోటిమొక్కల తేజస్సు కొలిచిన ఘడియ
- వృక్షసాక్షాత్కార జీవితం ముగిసింది
- ప్రకృతి పూజారి జీవయాత్ర ముగింపు

ఖమ్మం, మహా: అతని చేతుల్లో మట్టికి వాసన ఉండేది. అడవుల గుండె చప్పుడు అతని రొమ్ములో కొట్టుకునేది. మొక్కలు మాత్రమే కాదు, మానవత్వాన్ని కూడా పెంచిన వనజీవి రామయ్య... జీవితం మీద ప్రేమతో, ప్రకృతి మీద పరితాపంతో, సమాజం మీద సానుభూతితో నిండిన ఒక గొప్ప మనిషి. మట్టితో మమేకమై, విత్తనాల వితరణలో తన జీవితాన్ని తలవంచిన ఈ మహాత్ముడు కోటి మొక్కలు నాటిన వృక్షయోగిగా ప్రజల గుండెల్లో తలెత్తిన పచ్చదనపు పునాది. వనజీవిగా పిలవబడిన రామయ్య తానుంటే ప్రకృతి పుష్పించేది, మొక్కలు నవ్వేవి, ప్రజల హృదయాల్లో పచ్చదనం పెరిగేది ఒక సామాన్య రైతు బిడ్డగా జన్మించిన ఈ మహాత్ముడు, అసాధారణ జీవితాన్ని ఒడిసి పట్టాడు. "ఒక మనిషి తన చేతులతో ప్రకృతికి ఏమి చేయగలడు?" అనే అనుమానానికి తానే సమాధానంగా నిలిచాడు. రోజూ వంద మొక్కలు నాటి, వాటిని నీరేసి, సంరక్షించి, వృద్ధి చెందే వరకు కాపాడిన యోధుడు.

### వనజీవిని వీడిన తెలంగాణ ఓ శోకసందేశం, ఓ శపథం

తెలంగాణ తల్లి కన్న తండ్రులాంటి వనజీవిని కోల్పోయింది. ఇది కేవలం ఒక వ్యక్తి మరణం కాదు, అది ఒక యుగాంతం. మొక్కలతో మమేకమైన ఓ జీవుడు ఇక లేడన్న వార్త పచ్చదనాన్ని ప్రేమించే ప్రతి హృదయాన్ని కలిచివేసింది. ఆయన చివరి శ్వాస నాటిన మొక్కల చెంత నుంచే వొదలుకోవడం, ఆయన జీవితం ఎంత సహజమో, అంతే శాశ్వతమైపోయిందని తెలియజేస్తోంది.

వనజీవి అంత్యక్రియలు కచ్చితంగా ఆయన ఆశయాలకు అనుగుణంగా జరిగాయి. పెద్ద పెద్ద హాల్‌లు కాదు – ప్రకృతి గుండెల్లోని మట్టి బాట. గాలి, నీరు, ఆకులు, మొక్కలు, పక్షులు ఆయనకు నివాళులు అర్పించాయి. ఏ రాజకీయ వేదికలూ, ఫ్లెక్సీలు, బెనర్లు లేవు. ఆయన మృత దేహాన్ని చివరిసారిగా తాకినది – విత్తనాలు. అంత్యక్రియలు కన్నా ఆ వాతావరణం గొప్ప పాఠం. మనిషి చివరకు మట్టిలో కలవాలి. వనంలో అంత్యక్రియలు జరగాలనే ఆయన చివరి కోరికను నెరవేర్చడంలో కుటుంబసభ్యులు, సహచరులు చూపిన తపన – భావోద్వేగానికి గురి చేసింది.

02

## కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం



**ఖమ్మం, మహా:** కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామస హాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్ర జ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహిం చడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబు ల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

08

## దొరన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి

### ఖమ్మం ప్రకాష్ నగర్ లో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం



**ఖమ్మం, మహా:** దొరన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం నగరంలో పర్యటించారు. ముందుగా ప్రకాష్ నగర్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన తదుపరి ఖమ్మం నగర 58వ డివిజన్ దొరన్న కాలనీ లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు ఒక కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

# లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన జారే ఆదినారాయణ






**అశ్వారావుపేట/అన్నపురెడ్డిపల్లి, మహా:** ప్రభుత్వ పథకాల ప్రయోజనం సామాన్యుడికి ఎలా చేరుతోందో తెలుసుకునేందుకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ప్రత్యక్షంగా గ్రామాలను సందర్శిస్తున్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన మెండీ యశోద అనే లబ్ధిదారుని ఇంటికి వెళ్లి, ఆమె వండిన సన్న బియ్యంతో కూడిన భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ - ప్రజల ఇళ్లకు వెళ్లి వారి అభిప్రాయాలు తెలుసుకోవడమే నిజమైన ప్రజాప్రభుత్వ ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది అని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి 200 యూనిట్లు, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం వంటి పథకాల అమలుతో ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో సంభాషిస్తూ... వారి అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకుని సానుభూతితో స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్ణాహుతి

- భద్రాద్రిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు
- నేటినుండి నిత్య కళ్యాణం ప్రారంభం

**మహా, భద్రాచలం:** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 30 విశ్వావసు సంవత్సరం ఉగాది రోజు ప్రారంభం అయిన శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయు. బ్రహ్మోత్సవాలు చివరి రోజు ఉదయం చక్రతీర్థం, సాయంత్రం 6 గంటలకు ఘనంగా పూర్ణాహుతి జరిపారు. అనంతరం స్వామి వారికి శేషవాహన సేవ నిర్వహించి, ద్వాజావారోహనం, దేవతోద్వాసనము, ద్వాదశ ప్రదక్షణలు, ద్వాదశారాధనలు, శ్రీ పుష్పయాగం నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు సమాప్తి అయ్యాయి.



నేటినుండి నిత్యాకళ్యాణాలు ప్రారంభం భద్రాద్రిలో బ్రహ్మోత్సవాలు సందర్బంగా మార్చి 30 వ తేదీ నుండి ఏప్రిల్ 12 వరకూ స్వామివారికి నిత్య కళ్యాణం, దర్బారు సేవను నిలిపివేశారు. శనివారంతో బ్రహ్మోత్సవాలు ముగియడంతో ఆదివారం నుండి యదావిధిగా నిత్య కళ్యాణం, దర్బారు సేవ జరగనున్నాయు.

## ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర

**కూసుమంచి, మహా:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ బల్ ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ విజయ యాత్రను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం నుంచి ప్రధాన రహదారి గుండా హనుమ నామ కీర్తనలు చేస్తూ విజయ యాత్ర కొనసాగింది. కూసుమంచి పట్టణమంతా కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్వర్లు కంచర్ల రమాదేవి, చెన్నా మోహన్ రావు, రేలా ప్రదీప్ రెడ్డి, ఇంటూరి శేఖర్, మహేందర్ నాయక్. బెల్లం మురళి, వడ్డెంపుల నరేష్, వెంకట్ రెడ్డి, రాములు, బుచ్చిరెడ్డి, విజయపాల్ రెడ్డి, హనుమాన్ భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





**ఖమ్మం, మహా:** కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహించడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబుల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల పట్ల కమిట్మెంట్ ఉండే పాఠశాలలు రావాలని, తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలని మంత్రి స్కూల్ యాజమాన్యానికి తెలిపారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 6 నెలల క్రితం వచ్చినప్పటికీ నేటికి చాలా మార్పు ఈ పాఠశాలలో వచ్చిందని, అందుబాటులో ఉన్న 6 ఎకరాల స్థలంలో స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ తయారు చేయడం ప్రశంసనీయమని ఎంపీ అభినందించారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో కేంబ్రిడ్జి కరికులంతో విద్యా బోధన తీసుకు రావడం జరిగిందని అన్నారు. అంతకుముందు స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్స్ట్రుమెంట్ ప్లే విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త మాజీ ఇస్రో మిషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. సుందర మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి అధికారులు, కరెస్పాండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## వాయిదాల ప్రభుత్వానికి చరమగీతం పాడాలి



**సత్తుపల్లి, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వాయిదాల పద్ధతిలో అమలు చేస్తూ తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేకతను చూరగొన్నదని, ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. రైతు రుణమాఫీ ఏ గ్రామంలోనూ 100 శాతం అమలు చేయాలేదని, రైతుబంధు ఏ గ్రామంలోనూ పరిపూర్ణంగా అందలేదని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏమార్చి మోసం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులు అమ్మడం అప్పులు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని దుయ్యబట్టారు. 27వ తేదీన వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ వేడుకల్లో నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోజు ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో పార్టీ జెండాలు ఆవిష్కరించాలని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభివృద్ధి సంక్షేమ రంగాల్లో అలుముకున్న నిర్లక్ష్యం, జరుగుతున్న అవినీతిపై ఎండగట్టాలని, సైనికుల పనిచేయాలని కోరారు.

# ప్రజల కోసం పరితపించిన నేత యర్రా శ్రీకాంత్

**దూషణలతో ప్రజాసమస్యల పక్కదారి - సీపీఐ(ఎం)**



**కారేపల్లి, మహా:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించిన నేత యర్రా శ్రీకాంత్ అని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం అన్నారు. సింగరేణి మండల సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం రేగళ్ల మంగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భూక్య వీరభద్రం మాట్లాడుతూ సిపిఐ(ఎం) అఖిలభారత మహాసభకు వెళ్లి మృతిచెందారని తెలిపారు. కార్మిక కర్షక ఐక్యతే లక్ష్యంగా పనిచేసిన ప్రజల మనిషి యర్ర శ్రీకాంత్ అని కొనియాడారు. ఖమ్మం పట్టణంలో పేదల ఇళ్ల స్థలాలు,వివిధ వర్గాల ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాడారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు జరపకుండా అసభ్య పదజాలంతో అధికాం, ప్రతిపక్షాలు తిట్టుకుంటూ ప్రజల దఅష్టిని మళ్లించి మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఈనెల 16న పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ గారి సంస్మరణ సభ ఖమ్మం లో జరుగుతుందని దీనిలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గనాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు యర్రా శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి, మండల కమిటీ సభ్యులు యనమన గండ్ల రవి,ముండ్ల ఏకాంబరం, అజ్మీర శోభన్‌బాబు, దాసరి మల్లయ్య, గుర్రం వెంకన్న, వల్లభనేని మురళి, వల్లేబోయిన కొండలరావు, ఎండి. ఇస్మాయిల్, భూక్య లక్ష్మణ్, కేసగాని ఉపేందర్, కల్తీ రామచంద్రయ్య, తుమ్మోజు రామ్మూర్తి, మన్నెం బ్రహ్మయ్య, ఎరిపోతు భద్రయ్య, పొట్లకాయల రమేష్, కరపటి సీతారాములు, శేరు లలితమ్మ, ఆరెల్లి శ్రీరాములు, భాగం వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి

- పర్యావరణ రక్షణకు అంకితమైన జీవితం
- పచ్చదన యోధుడు: వనజీవి రామయ్య తుది ప్రయాణం
- ప్రకృతి ప్రేమికుడు: రామయ్య మరణంతో తీరని లోటు



**ఖమ్మం, మహా:** పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు వనజీవి దరిపల్లి రామయ్య (88) శనివారం తెల్లవారుజామున ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుండె పోటుతో కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సహా పలువురు రాజకీయ నాయకులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కోటి మొక్కలతో పచ్చదన ప్రచారం* ఖమ్మం జిల్లా రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దరిపల్లి రామయ్య, చిన్నతనం నుంచే మొక్కలపై అమితమైన ఇష్టంతో కోటికి పైగా చెట్లను నాటి, 'వనజీవి'గా గుర్తింపు పొందారు. "వృక్షో రక్షతి రక్షితః" (చెట్టు నిన్ను రక్షిస్తే, నీవు చెట్టును రక్షించు) అనే నినాదాన్ని జీవన సిద్ధాంతంగా స్వీకరించిన ఆయన, ప్రపంచానికి పచ్చదనం యొక్క ప్రాముఖ్య తను చాటిచెప్పారు. రోడ్ల పక్కన, గుడుల్లో, చెరువు కట్టలపై, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం ఆయనకు అలవాటు. ఆయన నాటిన మొక్కలు నీడనిచ్చే మహావృక్షాలుగా మారి, ఆయన కృషికి నిదర్శనంగా నిలిచాయి. రామయ్య తన భార్య జానమ్మతో కలిసి ఈ హరిత యజ్ఞంలో పాల్గొన్నారు. శుభకార్యాలకు వెళ్లినప్పుడు మొక్కలను బహుమతిగా ఇచ్చి, వాటిని పెంచాలని ప్రోత్సహించేవారు. తన మనవరాళ్లకు చందనపుష్ప, హరిత లావణ్య, కబంధ పుష్ప, వనశ్రీ వంటి చెట్ల పేర్లను పెట్టడం ఆయన ప్రకృతి పట్ల అచంచలమైన ప్రేమకు నిదర్శనం.

# ప్రకృతి వీరుడికి ఘన నివాళి

**ఖమ్మం, మహా:** ప్రకృతి ప్రేమికుడు, అడవుల రక్షకుడు, ప్రజల పట్ల అపారమైన మమకారం కలిగిన వనజీవి రామయ్య మరణ వార్త సర్వత్రా విషాదాన్ని నింపింది. ప్రకృతితో మమేకమై, జీవాన్ని వృక్షంగా మార్చుకున్న ఆ మహామనీషికి సమాజం శనివారం ఘనంగా నివాళులర్పిస్తోంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వనజీవి రామయ్య భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. రెడ్డిపల్లి గ్రామంలోని రామయ్య స్వగృహానికి చేరుకున్న కోటేశ్వరరావు , పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆయన, ''వనరామయ్య ఈ భూమిపై మానవత్వానికి, ప్రకృతికి జీవమూర్తిగా నిలిచిన అరుదైన వ్యక్తి. ప్రకృతిని భగవంతుడిలా ఆరాధిస్తూ, తాను ఊపిరాడ్చే ప్రతి క్షణాన్ని చెట్లతో అనుసంధానించారు. ఖమ్మం జిల్లా గర్వించదగ్గ వ్యక్తి ఆయన,'' అన్నారు.

**మానవత్వానికి, ప్రకృతికి బ్రతికిన జీవితమే రామయ్య.**



వనజీవి రామయ్య అడవి అడుగులో అడుగువేసి, వృక్షాన్ని వేదంగా భావించి, చెట్లకు జీవం పోసిన మహానుభావుడని నేతలు కొనియాడారు. అడవుల్లో చెట్లను నాటడం, వాటిని పరిరక్షించడం ద్వారా ఆయన ప్రకృతి పరిరక్షణకు బ్రతికారని, ప్రస్తుతం ఉన్న పర్యావరణ సంక్షోభ సమయంలో ఆయన జీవితమే మార్గదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజానికి స్ఫూర్తి కలిగించిన జీవితం వనజీవి రామయ్య సేవలు సామాన్యులను మాత్రమే కాదు, రాజనీతికుల్ని కూడా చైతన్య పరిచేలా ఉండినవని నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. ''ప్రపంచం లోపల కొత్త అభివృద్ధి పేరుతో ప్రకృతిని విధ్వంసం చేస్తుంటే... ఒక వ్యక్తి మాత్రం చెట్టును కాపాడటం కోసం తన జీవితాన్నే వితానంగా మార్చుకున్నాడు. ఇది చిన్న విషయం కాదు. ఇది భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప బోధన,'' అన్నారు. నెల్లూరి వెంట భారతీయ జనతా పార్టీ నాయకులు నున్న రవికుమార్, భూక్యా శ్యామ్ సుందర్ నాయక్, గుత్తా వెంకటేశ్వరరావు, మందడపు సుబ్బారావు , బి నాగరాజు, కోటమర్తి సుదర్శన్, వీరెల్లి లక్ష్మయ్య, రవీందర్, అల్లిక అంజయ్య, టేకుమట్ల వీర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# చెట్ల తండ్రికి కన్నీటి వీడ్కోలు..!

## పచ్చదనానికి ప్రాణం పోసిన పరమాత్మ

- మొక్కలకు మంత్రంగా నిలిచిన వనజీవి రామయ్య
- వనంలో కలిసిపోయిన జీవవృక్షం
- పచ్చదనం కోసం పచ్చినవాడైన పురుషుడు
- ప్రతి విత్తనంలో జీవించే మహాత్ముడు
- జీవించాల్సిందంతా మొక్కల్లోనే అన్న మహోన్నత జీవితం
- వనసంరక్షణకు వెలయిన మహోద్దేశం.




పత్రిక

**వనజీవి రామయ్య కన్నుమూత.**



ప్రకృతి పరిరక్షణకు జీవితం అంకితమైన పద్మశ్రీ వనజీవి రామయ్య ఇకలేరు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన, ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. కోటి మొక్కలు నాటి, వనవృద్ధికి పాటుపడిన ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2017లో పద్మశ్రీతో సత్కరించింది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామయ్య మరణ వార్త ప్రకృతి ప్రేమికులను కలిచివేసింది. ప్రకృతికి జీవం పోసిన

**ఖమ్మం, మహా:** (గడల.నరసింహారావు, సీనియర్ జర్నలిస్ట్.) అతని చేతుల్లో మట్టికి వాసన ఉండేది. అడవుల గుండె చప్పుడు అతని రొమ్ములో కొట్టుకునేది. మొక్కలు మాత్రమే కాదు, మానవత్వాన్ని కూడా పెంచిన వనజీవి రామయ్య... జీవితం మీద ప్రేమతో, ప్రకృతి మీద పరితాపంతో, సమాజం మీద సానుభూతితో నిండిన ఒక గొప్ప మనిషి. మట్టితో మమేకమై, విత్తనాల వితరణలో తన జీవితాన్ని తలవంచిన ఈ మహాత్ముడు కోటి మొక్కలు నాటిన వృక్ష యోగిగా ప్రజల గుండెల్లో తలెత్తిన పచ్చదనపు పునాది. వనజీవిగా పిలవబడిన రామయ్య తానుంటే ప్రకృతి పుష్పించేది, మొక్కలు నవ్వేవి, ప్రజల హృదయాల్లో పచ్చదనం పెరిగేది. ఒక సామాన్య రైతు బిడ్డగా జన్మించిన ఈ మహాత్ముడు, అసాధారణ జీవితాన్ని ఒడిసి పట్టాడు. "ఒక మనిషి తన చేతులతో ప్రకృతికి ఏమి చేయగలడు?" అనే అనుమానానికి తానే సమాధానంగా నిలిచాడు. రోజూ వంద మొక్కలు నాటి, వాటిని నీరేసి, సంరక్షించి, వృద్ధి చెందే వరకు కాపాడిన యోధుడు. పర్యావరణ పరిరక్షణ అనేది ఈ నాటి అత్యవసరత. కానీ ఈ యోధుడు దశాబ్దాల ముందే అర్థం చేసుకున్నాడు – అడవులు లేకుంటే మానవ జీవితం లేదు. వాతావరణ మార్పులు, ప్రాకృతిక విపత్తులు, నీటి కొరత, మానవ హింస – ఇవన్నింటికీ మూలం ప్రకృతిపై మన దాడి. దీన్ని ఆపడానికి అతను తన శరీరాన్ని, ప్రాణాన్ని మట్టికే సమర్పించాడు. అడవుల పాటలు ఆలపించిన వనజీవి ఇప్పుడు గాలి రూపంలో కొట్టుకుంటున్నాడు, ప్రతి ఆకులో పలుకుతున్నాడు, ప్రతి విత్తనంలో జననాన్ని కోరుతున్నాడు. వనజీవి రామయ్య మరణం తెలుగునాటి పచ్చదనానికి కన్నీటి వార్త. కానీ ఆయన విత్తిన ఆశ, ఆయువు పొందిన చెట్లు, ఆయన్ని స్మరించుకుంటూ మొక్కలు నాటే తరాలు ఆయన్ని మరణింపజేయవు. ఈ నివేదికలో ఆయన జీవితం, మార్గదర్శనం, ప్రాధాన్యత, పాఠాలు – అన్నింటినీ అధ్యయనం చేద్దాం. ఒక మనిషి ఎలా మహాత్ముడిగా మారగలడో, మొక్కలతో ఎలా చరిత్ర చెరిపిపెట్టొచ్చో తెలుసుకుందాం.

**వనజీవిగా మారిన సాధారణ మనిషి కథ.**

పొలం చాటున పుట్టిన ఆ చిన్నారి... గొడుగు వేసే చెట్టు కింద కలలుగన్న బాలుడు... పల్లె గాలుల్లో పచ్చదనం వెతికిన యువకుడు... అదే రామయ్య. అనంతరం "వనజీవి" అనే ఘన బిరుదుతో పిలవబడిన ఇతని జీవితం నిజంగా ఒక వృక్ష సంస్కృతి యాత్ర. ధన, దౌలత్యం, పదవులు లేని జీవితాన్ని సెలవుచెప్పి, కేవలం మొక్కల కోసం జీవించిన ఓ సాధారణ మనిషి కథ ఇది. కానీ అంత సాదారణం కాదు – ఎందుకంటే అతని జీవితం ద్వారా కోటి మొక్కలు ఈ భూమ్మీద జీవించాయి!

**జన్మస్థలం – చింతా మొక్కల మధ్య చిగురించిన జీవితం**

రామయ్య గారి జన్మ తెలంగాణాలోని ఒక సాధారణ వ్యవసాయ కుటుంబంలో. పల్లె గళగళలు, బర్రెల మేకలు, పచ్చని పొలాలు, వానదేవత ఆశించగలిగే భూమి – ఇదే ఇతని బాల్యం. చిన్ననాటి నుంచే ప్రకృతి పట్ల ఆకర్షణ. ఇతరులు ఆటల్లో మునిగిపోతే, రామయ్య చెట్లతో మమేకమయ్యేవాడు. ఓ చెట్టు నీడలో మౌనంగా కూర్చొని ఆ ఆకుల రొమ్ములో తపస్సు చేసేలా నిలిచిపోయే వాడిని.

**విత్తనాల వైపు అడుగులు – పచ్చదనం కోసం ప్రాణాల అంకితం**

తన జీవిత గమ్యం మానవుల మధ్య కాకుండా వృక్షాలలో ఉందని గ్రహించిన రామయ్య, యువకుడిగా మొదటి మొక్కను నాటాడు. అది ప్రామాణిక మొదటి అడుగు. ఆ మొక్క పెరిగింది. అటవీ ప్రాంతంలో పిల్లలతో కలసి నీరేశారు. రామయ్య గుండె లోతుల్లో ఆశ పెరిగింది – ఒకటి కాదు, వందలు, వేల మొక్కలు నాటాలన్న. క్రమంగా ఆయన వృత్తిగా వృక్షాన్ని ఎంచుకున్నారు. ఉద్యోగం, సంపాదన అన్నీ పక్కనబెట్టి అడవిని, పల్లె పొలిమేరల్ని ఆశ్రయించారు. "రోజుకు వంద మొక్కలు" అనే వ్రతాన్ని చేపట్టిన రామయ్య, వర్షం, ఎండ, గాలులెదురైనా వెనకడుగేయలేదు. తన చేతులతో మట్టిలో విత్తనం నాటే ప్రతి క్షణం – ఆయనకు భగవద్గీత పఠనం లాంటి పవిత్రతను ఇచ్చేది.

**ఆయన జీవనశైలి – ప్రకృతికి వందనంగా ప్రతి శ్వాస**

వనజీవి జీవితం చాలా మందికి విచిత్రంగా అనిపించవచ్చు. కానీ ఆయన బతుకు నిజంగా భూమికి భక్తితో నిండినవది. ప్లాస్టిక్ వాడకం ఆయనకు అపవిత్రం. నీటి వృధా ఆయనకు పాపం. చెట్లను నరకడం అతనికి మానవత్వ హత్య. ఇంటికి బదులు అడవి. బెడ్‌కు బదులు ఆకుపచ్చ నేల. పొట్టనిపోతే బియ్యం దానం చేసేవాడు కానీ మొక్క నరకడం మాత్రం ఊహించేవాడు కాదు. ఆయన విత్తనాలు కాపాడేవాడు – మట్టిలో మాత్రమే కాదు, ప్రజల మనస్సుల్లోనూ. ప్రతి ఇంటిలోనూ ఒక మొక్క ఉండాలని కోరుకున్న వృద్ధ బాలుడు. చిన్నారులకు వృక్షాల విలువ నేర్పిన ఓ పాఠశాల. పల్లెల్లో తిరుగుతూ మొక్కలు నాటించే యాత్రికుడు. గొర్రెలకు ప్రతి పస్తెలాగా ఆయనకు మొక్కలతో మమేకమైంది. ఈ జీవనశైలే ఆయనను "వనజీవి"గా మార్చింది – పేరు కాదు, ఒక పచ్చదనం భరించిన బిరుదు.

**ప్రారంభ అవమానాలు – పచ్చదనం చీల్చిన సంఘం**

ఆయన మొదట ఈ యజ్ఞం మొదలుపెట్టినప్పుడు చాలామంది "నాటు పిచ్చోడు" అన్నా, "వృధా ప్రయాస" అన్నా, "ఇవన్నీ కొండ కబుర్లు" అన్నా వినిపించేవి. కానీ రామయ్య స్థైర్యాన్ని కోలలేదు.

## కోటి మొక్కల ప్రదాత మృతి
# ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు

- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన**



**ఖమ్మం, మహా:** కోటి మొక్కల ప్రదాత.... పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్ధించారు. ఆయన భార్య జానమ్మకు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వనజీవి రామయ్య మృతి
# మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం, మహా:** దార్శనికుడు, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య గారు 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరితయాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకున్నారని, నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య గారు తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి, యావత్తు ప్రపంచానికి స్ఫూర్తి దాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మెగా ఆర్గానిక్ మేళాను ప్రారంభించిన
# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**సేంద్రియ ఉత్పత్తులే ఆరోగ్యానికి శ్రేష్టకరం**





**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలోని కవి రాజ్ నగర్ లో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థాయి మెగా ఆర్గానిక్ మేళాను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి శనివారం ప్రారంభించారు. మార్కెట్ లో ఏర్పాటు చేసిన సేంద్రీయ ఉత్పత్తులతో కూడిన స్టాళ్లను పరిశీలించారు. నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. సేంద్రియ ఆహారమే ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టకరమని అన్నారు. చిట్టి ముత్యాల బియ్యం, అరకు చాయ్ ను తాము చాలా ఏళ్లుగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ స్టాళ్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో..: సంయుక్త కిసాన్ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మిక్కిలినేని నరేందర్, మంజుల, దీపక్ చౌదరి, టీ ఏ సీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు శ్రీ కళా రెడ్డి దుంపల రవి, ఎయిర్ టెల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

- వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు
- మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను



**ఖమ్మం, మహా:** తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరారెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తోలకాలకు పాల్పడితే
# చర్యలు తప్పవు

**ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**




**మణుగూరు, మహా:** అక్రమంగా ఇసుక తోలకాలకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏడూళ్లబయ్యారం సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కల్పించే విధంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించినా...రాత్రి సమయంలో వాహనాల ద్వారా ఇబ్బందులు కల్పించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాత్రి సమయంలో అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను పెద్దవాగు నుంచి తోలకాలు తోలుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని. అక్రమంగా ఇసుక తోలకాలకు పాల్పడితే ట్రాక్టర్లతో పాటు, డ్రైవర్, ఓనర్ లపై కేసు నమోదు తప్పవున్నారు.

## వనజీవి రామయ్య మృతి పట్ల
# బీజేపీ నేతల ప్రగాఢ సానుభూతి

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రానికి ప్రకృతి పరిరక్షణ పట్ల అమోఘమైన చైతన్యం నింపిన వనజీవి రామయ్య మృతిపై భారతీయ జనతా పార్టీ ప్రముఖులు గాఢ విచారం వ్యక్తం చేశారు. వనవాసుల హక్కుల కోసం, అడవుల ఉనికికి అడ్డుగోడగా నిలిచిన ఆ పోరాట యోధుడి అకాల మరణం పట్ల స్పందించిన బీజేపీ నాయకత్వం, ఆయన సేవలకు ఘన నివాళి అర్పిస్తూ, కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , కేంద్ర హోంసహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు, జాతీయ నాయకులు , తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఇంచార్జిగా వ్యవహరిస్తున్న పొంగులేటి సుధాకర్ రెడ్డి వనజీవి రామయ్య మరణవార్తను తెలుసుకున్న వెంటనే తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. వారు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావును ఫోన్ ద్వారా సంప్రదించి, రామయ్య మృతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి ద్వారా ఆయన కుటుంబానికి పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇది కేవలం ప్రకటన పరమైన సానుభూతి కాదని, వాస్తవంగా రామయ్య కుటుంబానికి అవసరమైన సమయంలో మేమందరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వనజీవి రామయ్య సహజ సంపదల పరిరక్షణకు చేసిన అశేష కృషి, రాజకీయ వ్యవస్థపై ఆయన నిర్వహించిన విమర్శాత్మక పోరాటం, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల ఆయన చూపిన నిజాయితీ అన్నీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం




**బూర్గంపాడు, మహా:** మండలంలోని లక్ష్మీపురంలో రూ,15 లక్షల ఐటీసి సిఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి పరిసర ప్రాంతంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి స్టాఫ్ నర్సులతో మాట్లాడి పలు సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఐ టి సి మేనేజర్ జంగల్ రావు , బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు

**ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి**



**సత్తుపల్లి, మహా:** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, సేవాభావంతో రోగులతో మెలగాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘమయి అన్నారు. శనివారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో హాస్పటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ పరిశీలించి వైద్యులు, వైద్య సిబ్బంది గైర్హాజరను పరిశీలించారు. ఇన్ పేషెంట్ రోగులను ఆమె ప్రత్యక్షంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు అందిస్తున్న భోజనాన్ని ఆమె రుచి చూసి పరిశీలించారు.

ANN తెలుగు

మహా పత్రిక

Follow: @ANNTELUGU

13-04-2025 | ఆదివారం, హైదరాబాద్

WWW.EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం



# ఛత్తీస్ ఘడ్ లో ఎదురుకాల్పులు

- ముగ్గురు మావోయిస్టులు మృతి
- మృతుల్లో ఎల్ ఓ ఎస్ కమాండర్ అనిల్ పునెం



**చర్ల, మహా:** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ బీజాపూర్ జిల్లా అడవుల్లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. జిల్లా నేషనల్ పార్క్ ఏరియా అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ తెలిపారు. ఇంకా పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందే అవకాశం ఉందని, ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఇంద్రావతి టైగర్ రిజర్వుడు ఫారెస్టులో మావోయిస్టులు ఉన్నట్లు నిర్దిష్టమైన సమాచారంతో భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసు పడడటంతో వారి మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. మధ్యాహ్నం వరకు రెండు వైపులా అడపాదడపా కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు.మృతుల్లో ఒకరు అంబేలి పేలుడు సూత్రధారి మట్వాడా ఎల్‌ఓఎస్ కమాండర్ అనిల్ పునెం గా గుర్తించారు.అతడిపై రూ,5 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మరికొందరు గాయపడ్డారని గాయపడిన వారి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## ఎన్కౌంటర్ లో ముగ్గురు మావోయిస్టు లు మృతి

**మహా భద్రాచలం :** చతిస్గడ్ బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ఏరియా అటవీ ప్రాంతలో మావోలకు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్కౌంటర్ లో ఇప్పటివరకు ముగ్గురు మావోయిస్టు లు మృతి చెందినట్లుగా ఎస్ పి జితేంద్ర కుమార్ తెలిపారు. సంఘటన స్థలం నుండి భారీ గా ఆయుధాలు స్వాదీనం చేసుకున్నారు. మరికొందరు మావోలు తప్పించుకున్నారని భద్రతా బలగాలు అడవులను గాలిస్తున్నాయి.

## భక్తురాలిపైకి దూసుకెళ్లిన కారు



**మహా, భద్రాచలం:** రామాలయం దగ్గర భక్తురరాలి Shah ఒక కారు దూసుకుని వెళ్లడంతో తీవ్ర గాయాలు అయిన సంఘటన భద్రాచలంలో చోటుచేసుకుంది. కరీంనగర్ కు చెందిన 8 మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం వచ్చి ప్రసాదాల కౌంటర్ కి వెళ్లే దారిలో నిద్రిస్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

### సీపీఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి



**చర్ల, మహా:** సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా శనివారం చర్ల మండలంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా సీపీఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కలిగిన 147 కోట్ల మంది భారతీయులను ఒక తాటిపైకి తెచ్చిన మన రాజ్యాంగ స్ఫూర్తిగా విఘాతం కలిగిస్తున్నారని. 370 ఆర్టికల్ రద్దు ట్రిపుల్ తలాక్ రద్దు, వక్ఫ్ చట్ట సవరణ లాంటి విషయంలో అందరినీ విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాలు చేస్తూ మైనార్టీలను అభద్రతాభావానికి గురి చేస్తున్నారని దేశంలో స్వేచ్ఛ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ నిర్బంధాల గురి చేస్తున్నారన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి అనేక మంది యువకులు, దేశ స్వతంత్రం కోసం ప్రాణ త్యాగం చేశారని కులం మతం కన్నా దేశం మిన్న అని భావించారని కానీ నేటి పాలకులు అధికారం కోసం కులాన్ని, మతాన్ని వాడుకుంటూ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు. సిబిఐ ఈడి ఎలక్షన్ కమిషన్ తదితర రాజ్యాంగ సంస్థలను దుర్ధినియోగపరుస్తూన్నారని. ప్రతిపక్షాలను లొంగదీసుకోవడానికి ఉపయోగించు కుంటున్నారన్నారు. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ, రాష్ట్రాల హక్కులను హరించి వేస్తూ గవర్నర్ల జోక్యం పెరిగి, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. దక్షిణఉత్తర రాష్ట్రాల మధ్య వివక్షత ప్రదర్శిస్తూ రెండు ప్రాంతాల మధ్య విద్వేషాలు పెంచే చర్యలు చేపడుతున్నారన్నారు. దళితులు, ఆదివాసీలు, బలహీనవర్గాలపై దాడులు, మహిళలపై లైంగిక దాడులు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. దేశంలోని సహజ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నారని రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకొని రాకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టినందుకు జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. అడ్డగర్ల తాతాజీ. మండల సమితి సభ్యులు చల్లా లక్ష్మీనారాయణ. కల్లూరి సీతారాములు. ఉప్పులూరి నాగరాజు. తోట శ్రీను. ఉప్పులూరి వెంకట నరసమ్మ. కట్టం రత్తమ్మ. రమణ. మహేష్. రాజు. రామకృష్ణ. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## భద్రాచలం ఎస్ ఐ గా స్వప్న



**మహా, భద్రాచలం:** భద్రాచలం టౌన్ ఎస్ ఐ గా స్వప్నను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు టౌన్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి ని కొత్తగూడెం వి ఆర్ కు బదిలీ చేశారు. అలాగే ఐ టీ కోర్ భద్రాద్రి కొత్తగూడెం లో విధులు నిర్వహిస్తున్న శ్రావణ్ కుమార్ ను భద్రాచలం టౌన్ 2 వ ఎస్ ఐ గా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# ఆదర్శనీయుడు కామ్రేడ్ కుంజా బొజ్జి

### కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభలో వక్తలు



**మహా, భద్రాచలం:** మాజీ ఎమ్మెల్యే అమర జీవి కామ్రేడ్ కుంజా బొజ్జి ఆదర్శనీయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు అన్నారు. కామ్రేడ్ కుంజా బొజ్జి 4వ వర్ధంతి సభ సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది.సిపిఎం అధికారంలో లేకున్నా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషించిందని నియోజకవర్గ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేసిందని అన్నారు. ఏజెన్సీ సమస్యల పైన కామ్రేడ్ కుంజా బొజ్జి అసెంబ్లీలోను, బయట పోరాటా లలోను తనదైన శైలిలో ప్రస్తావించే వారని అన్నారు.కామ్రేడ్ కుంజ బొజ్జి స్ఫూర్తితో నిరంతరం వర్గ పోరాటాలు కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని ఆయన స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పార్టీని నిర్మించాలని పిలుపునిచ్చారు.. ముందుగా కామ్రేడ్ కుంజా బొజ్జి స్తూపం వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించగా ఆయన చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కొలగాని బ్రహ్మాచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా పార్టీ సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్, ఎం.వి.ప్రసాదరావు,కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్‌కుమార్, డి సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస్, డి రాఘవయ్య, ఉస్తేలాజ్యోతి, కుంజాశ్రీనివాస్ సంద్ర భూపేంద్ర, డి కనక శ్రీ,చౌక్కా మాధవరావు, చాట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వనజీవికి నివాళులర్పించిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) నేతలు

**ఖమ్మం, మహా:** పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కలు నాటి హరిత వనాల పెంపుకు పునాదులు వేసిన వనజీవి రామయ్యకు టియుడబ్ల్యూజే( ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా వాసిగా ఈ ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి ఇతరులకు మొక్కలు నాటడం పై అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య అని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# కుంజా బొజ్జి చిరస్మరణీయుడు



**చర్ల,మహా:** భద్రాచలం మాజీ శాసనసభ్యులు కుంజా బొజ్జి నాలుగో వర్ధంతి కామ్రేడ్ బి ఎస్ రామయ్య భవన్లో ఘన నివాళి అర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భద్రాచలం నియోజకవర్గం అడవి వెంకన్నగూడెంలో జన్మించిన కుంజా బొజ్జి పెద్ద బాలశిక్ష తో అక్షరాభ్యాసం చేసి తెలంగాణ సాయుధ పోరాట దళాలకు అండగా ఉంటూ క్రమంలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై కమ్యూనిస్టు పోరాటాలతో ఆనాటి కాలంలో వెట్టి చాకిరి మేకల పుల్లరి వేతన దోపిడీ మహిళలకు లైంగిక దాడులు తునికాకు పోరాటాలు చేస్తూ భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యుడుగా 1985, 1989, 1994 సేవలందించి నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిచిందంటే దానికి మూల కారణం ఆ నాటి కుంజా బొజ్జి సేవలు మరువలేవని అధికార పార్టీ ఏది ఉన్న అక్కడికి శాసనసభ్యుడిగా గళం విప్పి సమస్య సాధించుకొని వచ్చే మొండి పట్టుదల ఆయన సొంతమని ఈ ప్రాంతంలో విద్యా వైద్యం రోడ్డు కరెంటు అన్నిటిలో ఏ సమస్య పైనైనా పోరాటం ద్వారా సాధించుకోవాలని లక్ష్యంతో ఆ ఆనాటి కాలంలో ఎన్నో అవరోధాలు వచ్చినా ప్రాణాలను లెక్కచేయకుండా కమ్యూనిస్టు పార్టీ కోసం ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసం ప్రజల కొరకు పాటుపడ్డ నీతి నిజాయితీ గల పోరాటయోధుడు అని సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకు వచ్చిన నేత అని నిర్బంధాలను కూడా సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో 1985 నవంబర్ నవంబర్ 5 ఐదున కమ్యూనిస్టు నాయకులైన బత్తుల భీష్మారావు వెంకటరెడ్డి ని కొంతమంది నరహంతకులు దారి కాపలా చేసి చంపిన వేటికి భయపడకుండా పోరాటాల నిర్వహిస్తూ తన చివరి శ్వాస వరకు ప్రతి ఉద్యమంలో ప్రతి సభలో ఆయనకు భాగస్వామ్యం అండగా ఉంటూ ఏజెన్సీ ముద్దుబిడ్డ కుంజా బొజ్జి అని కొని ఆడారు.

# ధరిత్రి ముద్దుబిడ్డ "వనజీవి" పద్మశ్రీ రామయ్య





- వనజీవి రామయ్య మృతి దేశానికే తీరనిలోటు
- రామయ్య మృతిపట్ల మంత్రి తుమ్మల సంతాపం
- పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య
- మొక్కలే ప్రాణంగా జీవించిన మహోన్నత శిఖరం
- వన సంరక్షణ ధ్యేయంగా రామయ్య కృషి

**ఖమ్మం, మహా:** ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ దరిపల్లి రామయ్య మృతి దేశానికీ తీరనిలోటని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. వనజీవి రామయ్య మృతి పట్ల మంత్రి తుమ్మల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చెట్లనే ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి వనజీవి రామయ్య మరణం ధరిత్రికి తీరని లోటని మంత్రి తుమ్మల అన్నారు. కోటికి పైగా మొక్కలు నాటి, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. తన మనవరాళ్లకు సైతం మొక్కల పేర్లు పెట్టుకున్న నిజమైన ప్రకృతి ప్రేమికుడు రామయ్య అంటూ మంత్రి తుమ్మల కొనియాడారు. వన జీవి రామయ్య మృతి దేశానికి, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన రామయ్య కుటుంబ సభ్యులకు సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**పర్యావరణహితమే పద్మశ్రీ రామయ్య లక్ష్యం...**

పర్యావరణ హితం కోసం రామయ్య అనుక్షణం పరితపించాడని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ప్రతిక్షణం సమాజం కోసం పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేశాడని, కోటి మొక్కలు నాటి ఇంటి పేరునే వనజీవి గా మార్చుకున్న ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య అని మంత్రి తుమ్మల కొనియాడారు. రామయ్య తో 1994 నుంచి విడదీయరాని బంధం ఏర్పడిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**మరణించేవరకు ధరిత్రి కోసమే...**

ప్రకృతి ప్రేమికుడిగా మొక్కల పెంపకం సంరక్షణగా జీవి రామయ్యకు పెట్టింది పేరు అన్నారు. భావితరాలకు స్ఫూర్తి నింపే విధంగా వన జీవరామయ్య చివరి నిమిషం వరకు పనిచేశారని గుర్తు చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో సైతం మొక్కల పెంపకం సంరక్షణ పైనే ఆలోచించారని, పలుమార్లు తాను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సమయంలో సైతం మొక్కల పెంపకం సంరక్షణ పైనే మాట్లాడేవారని గుర్తు చేశారు. హైదరాబాదులో రామయ్య చికిత్స పొందుతున్న సమయంలో సైతం పరామర్శించానని రామయ్య జీవితాన్ని ప్రకృతికి అంకితం చేస్తున్నట్లు తెలిపారని మంత్రి గుర్తు చేశారు.

**ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి తుమ్మల**

పద్మశ్రీ వనజీవి రామయ్య మరణం పట్ల మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రతిక్షణం రామయ్య ప్రధాన రహదారి చెట్ల కిందనే గడిపాడని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. తాను వచ్చే వెళ్లే సమయంలో ఆప్యాయంగా పలకరించి తన ఒకే ఒకే నివాసానికి వెళ్లిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. రామయ్య జీవితం దేశానికి అంకితం చేశాడని రామయ్య లాంటి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. రామయ్య నేటి సమాజానికి ఆదర్శమని తుమ్మల కొనియాడారు.

# తెలంగాణ లో బిజెపి అధికారం లోకి రావాలి

- ప్రజల ఆకాంక్షలను దారి మళ్లించి కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్
- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ లో బీజేపీ అధికారం లోకి వస్తేనే అభివృద్ధి పరుగులు తీస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కోన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో శనివారం గావ్ చలో అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు. గ్రామంలో ప్రదర్శన చేశారు. దివ్యాంగులు, ప్రజలను కలిసి వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీధులను శుభ్రం చేశారు. విశ్వకర్మ రుణాలు పొందిన లబ్ధిదారులను ఘనంగా సన్మానించారు. దూగాడ మిషన్ యూనిట్ల ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు...గతం లో చేతివృత్తిదారులను విస్మరించారని అన్నారు. 'మోడీ పాలన లో చేతివృత్తిదారులకు పెద్దపీట వేశారని అన్నారు. కేంద్రం ప్రవేశపెటే పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేశారని అన్నారు..బీజేపీ తోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. రైతులు, కార్మికులు, అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కి తెలంగాణ లో బీజేపీ కి అధికారం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్రం అందించే నిధులు రాష్ట్రం దారి మళ్లించకుండా పంచాయతీలకు నేరుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా... ప్రజల ఆకాంక్షను దారి మళ్లించి పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. బీజేపీ ని స్థానికంగా బలోపేతం చేయాలని సూచించారు. జమ్ముకాశ్మీర్ ఆర్టికల్ 370 ని తొలిగించినట్లు తెలిపారు. 2014 కు ముందు ధాన్యం కు ధర ఎలా ఉంది..ఈ రోజు ఎలా ఉంది రైతులు చూస్తున్నారని అన్నారు. మోడీ కి అండగా అందరూ నిలబడాలని సూచించారు. ఫసల్ బీమా పథకం ను కేసీఆర్, రేవంత్రెడ్డి లు అమలు చేయలేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కు బీజేపేతర ప్రభుత్వాలకు ఎలాంటి వివక్ష చూపటం లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్రెడ్డి, వేణుగోపాల్రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, నాయకులు తొగాటి నాగచారి, సయ్యద్ మోహినుద్దీన్, షేక్ షర్ఫుద్దీన్, ఎలిగేటి గిరి, పురాణం దివాకర్, గెల్లా సాయి, కొండా హర్ష, కందరబోయిన గోపి, కె.లక్ష్మినారాయణ, కె.అప్పారావు, వెంకటేష్, వెంకటేశ్వర్లు, బోల్ల రవి, కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపప ప్రారంభోత్సవం




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం దత్తత గ్రామమైన పెనగడప గ్రామాన్ని శనివారం సందర్శించిన సందర్భంలో, సిఎండి ఆదేశించిన విధంగా రెవెన్యూ బడ్జెట్ నుండి 90 వేల వ్యయంతో అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశాలలో గ్రంథాలయ నిర్మాణాన్ని మరియు 2.2 లక్షల వ్యయంతో పెనగడప గ్రామంలోని అంగన్వాడి పాఠశాల నందు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం రామవరంలోని అంబేద్కర్ పార్కులో 3.5 లక్షల వ్యయంతో నిర్మించిన వాకింగ్ ట్రాక్, టాయిలెట్స్ ను జిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు అంబేద్కర్ పార్కును ఆధునికరించి వాకింగ్ ట్రాక్ మరియు టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేయడం ద్వారా, అక్కడికి వాకింగ్ కి వస్తున్న వారికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, అలాగే ఈ ఆధునికరణ పనులకు సానుకూలంగా స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేయించిన జిఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రామవరంలోని గణేష్ చౌరస్తా లోని పార్క్ కు 12 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ మరియు టాయిలెట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిఎం షాలెంరాజు మాట్లాడుతూ, సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్ బలరాం పర్యటనలో ఆయన ఆదేశించిన ప్రకారం గ్రంథాలయ ఏర్పాట్లను చేయాలని తెలిపిన ప్రకారం ఎజిఎం(సివిల్) సిహెచ్.రామకృష్ణ కు




తెలిపిన వెంటనే వారు వారి బృందంతో త్వరిగతిన పనులను పూర్తి చేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ గ్రంథాలయాలను పెనగడప గ్రామంలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని, అలాగే చిన్నారులకు వినోదాత్మక పాఠ్య పుస్తకాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే అంగన్వాడి లోని చిన్నారులకు కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నామన్న వారి విజ్ఞప్తికి తమ వంతు సహాయంగా 20 కుర్చీలను వితరణ చేస్తున్నామని తెలియజేశారు. రామవరం లోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అక్కడ నివసిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉన్న అంబేద్కర్ పార్క్, గణేష్ చౌరస్తాలోని పార్క్ లను ఆధునికరణ కొరకు కార్మిక ప్రతినిధులు మరియు రాజకీయ ప్రతినిధుల ద్వారా అనేక పర్యాయాలు వారి విజ్ఞప్తులను తెలియజేస్తూ దరఖాస్తులను ఇచ్చారని ఈ దరఖాస్తులను ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ ఆధునికరణ పనులను చేపట్టడం జరిగిందని, ఈ పార్కులను వీక్షకులు అందరూ వినియోగించుకొని వారి యొక్క ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు.

# కుంజా బొజ్జి ఆశయ సాధనకై పోరాడుదాం



**మణుగూరు,మహా:** భద్రాచలం మాజీ శాసనసభ్యులు, సిపిఎం రాష్ట్ర నాయకులు కుంజా బొజ్జి ఆశయాల సాధనకు కృషి చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు, శనివారం మణుగూరు శ్రామిక భవన్ లో కుంజా బొజ్జి నాలుగవ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన,గిరిజనేతర ప్రజలను చైతన్యంచేసి అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడిని కొనియాడారు.భద్రాచలం ఎమ్మెల్యేగా విశేషమైన కృషి చేసి విద్యా, వైద్యం, మంచినీరు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని తెలిపారు, మంచి కమ్యూనిస్టుగా పార్టీ నిర్ణయాల అమలులో ఏనాడూ రాజీ పడలేదన్నారు, నిస్వార్థంగా, నిరాడంబరంగా జీవితాంతం గడిపారని అన్నారు, కమ్యూనిస్టు రాజ్యం సాధించడమే ధ్యేయంగా తన జీవితాన్ని ఉద్యమానికి అంకితం చేసిన విప్లవకారుడని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి రమేష్,మండల కమిటీ సభ్యులు గుండి భీమయ్య,గుండి రమేష్, ఆఫీస్ కార్యదర్శి నర్సయ్య,పొడియం నాగేశ్వరరావు, పవన్, సోడి ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ మాణిక్య రావు పై బదిలీ వేటు
## ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో రిపోర్టు చేయాలని ఆదేశాలు
### నూతన తహశీల్దార్ గా వెంకటేశ్వర్లు నియామకం

**నేలకొండపల్లి, మహా:** స్థానిక తహశీల్దార్ జె. మాణిక్యరావు పై బదిలీ వేటు పడింది. సెప్టెంబర్ 6 న నేలకొండపల్లి తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. అదిలాబాద్ జిల్లా నుంచి బదిలీలలో భాగంగా నేలకొండపల్లి తహశీల్దార్ గా వచ్చారు. కాగా వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే తనను అదిలాబాద్ జిల్లా కు బదిలీ చేయాలని కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నారు. కానీ శనివారం తనను నేలకొండపల్లి తహశీల్దార్ పోస్టింగ్ నుంచి బదిలీ చేస్తూ కలెక్టర్ కార్యాలయంకు అటాచ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం లో ధరణి విభాగంలో సూపరిండెంట్ గా పని చేస్తున్న వి.వెంకటేశ్వర్లును నేలకొండపల్లి



తహశీల్దార్ గా పోస్టింగ్ ఇస్తూ జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. కాగా ఏడు నెలల కాలంలోనే ఆకస్మిక బదిలీ చేయటంతో చర్చంశనీయంగా మారింది.



## భారీగా నిషేదిత గంజాయిని పట్టుకున్న
### జిల్లా పోలీసులు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, భారీ మొత్తంలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని పట్టుకున్నారు. పోలీసుల కథనం మేరకు శనివారం ఉదయం 9:30 గంటలకు విశ్వసనీయ సమాచారం ప్రకారం కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో, యూపీ రాష్ట్రానికి చెందిన యుపి 82 8T 9894 అను నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 727.360కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగిందని, ఇది సుమారుగా 3 కోట్ల 63 లక్షల,68 వేల రూపాయల విలువ గలదని పోలీసులు తెలిపారు. లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా, ఈనెల 10న నగదును ఇచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక గ్రామ అటవీ ప్రాంతంలో, కొర్రా సీతా రాములు, వంతాల విశ్వనాద్, వంతాల బాబూరావు, కిలో చిన్నారావు,కిలో సాయి బాబు, కిలోశంకర్ రావు, భద్రిల వద్దనుండి గంజాయి కొనుగోలు చేసి లారీ క్యాబిన్ కు మరియు ట్రక్ మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక చాంబర్ లాగా తయారు చేసి, అందులో అమర్చుకుని తిరిగి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేధిత గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో కొత్తగూడెం వన్టౌన్ మరియు సిసిఎస్ పోలీసులు వీరిని పట్టుకోవడం జరిగిందని, నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి రవాణాకు ఉపయోగించిన లారీను మరియు మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న
## కేంద్ర సర్కార్

- ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల హక్కులను హరించివేస్తూ పాలన సాగిస్తున్న బిజెపి
- దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలు, మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్క్సర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటి పైకి తెచ్చిన మన రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని, పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాఠాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబెద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాల పై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెపుతారని హెచ్చరించారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ జాతీయ నాయకులు
### పొంగులేటి సుధాకర్ రెడ్డి రెండు రోజుల పర్యటన

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు క్యాంపు కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన విడుదలైంది. పర్యటనలో భాగంగా ఆది, సోమవారాల్లో జిల్లాలో ఉంటారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు, పటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఖమ్మంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పరిసరాల స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై అవగాహన కల్పిస్తారు. 11 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గంలోని పేరువంచ గ్రామంలో గావ్ ఛలోబస్తీ ఛలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అందులో భాగంగా దళిత బస్తీలో పర్యటించి అక్కడి కుటుంబాలతో కలిసి సహపంక్తిలో భోజనం చేస్తారు. సాయంత్రం 6 గంటలకు ఖమ్మం జడ్పీసెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద దీపాలంకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. సోమవారం ఉదయం 8గంటలకు అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరై నివాళులర్పిస్తారు. 11గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించే అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరవుతారు. సాయంత్రం 4గంటలకు తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీతో వెళ్లి పలు కుటుంబాలు సుధాకర్రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరనున్నాయి. సాయంత్రం 5గంటలకు రఘునాథపాలెం మండలంలోని చిమ్మపూడి గ్రామంలో పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తారు. అనంతరం అక్కడే జరిగే దళిత మహిళల సమ్మేళనం, సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వారినుద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే పలు ప్రయివేటు కార్యక్రమాలకు హాజరవుతారు.

### గావ్ చలో గర్ చలో తోనె
## రాష్ట్రము లో బీజేపీ అభివృద్ధి



**కామేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అభివృద్ధి పాటు అధికారంలోకి రావాలి అంటే గావ్ చలో గర్ చలో కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని ముచ్చర్ల,జాస్తి పల్లి, లింగాల, నెమలిపురి గోవింద్రాల, సాతానిగూడెం పండితాపురం ఊట్కూరు గ్రామాల్లో మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి భూక్య శ్రీనివాస్ పాల్గొని బిజెపి పార్టీని ప్రజలకి చేరువయ్యే విధానం ముందుకు తీసుకువెళ్లాలో గ్రామ గ్రామాన అభివృద్ధి,అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించారు.w

## ఉపాధి కూలీలకు పని కల్పించాలి

**నేలకొండపల్లి, మహా:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు కూలీలకు సరిపడా కల్పించాలని ఉపాధి హామీ పథకం కూలీల సంఘం జిల్లా నాయకులు పాకనాటి గోపిరెడ్డి డిమాండ్ చేశారు. మండలం లోని అనంతనగర్ లో ఉపాధి హామీ పనుల వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ఉపాధి పనులు సరిపడా కల్పించకపోవటం వలన చాలా వందలాది కూలీలు ఇంటి వద్దనే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే కూలీలు మళ్లీ వలస' బాట పట్టకతప్పదని అన్నారు. ప్రతీ కూలీలకు కనీసం వంద రోజులైనా పని కల్పించాలని కోరారు. కేంద్రం ఉపాధి హామీ పథకం పట్ల నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. పనులు ఎంపిక లో కొర్రిలు పెట్టి కూలీలకు అన్యాయం చే



స్తున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. అదే విధంగా మండే ఎండలో పనులు చేస్తున్నప్పటకీ గత రెండు నెలలు నుంచి కూలీల వేతనాలు రావటం లేదన్నారు. వెంటనే కూలీల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కూలీలు పాకనాటి సీతారాం రెడ్డి, చింతమళ్ల యశోధ, ఆనం వెంకటరెడ్డి, కర్ల బాలస్వామి, సుశీల, రాయి జయమ్మ, చింతమళ్ల వెంకటరమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మధిరలో రౌండ్ టేబుల్ సమావేశం




**మధిర, మహా:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకిస్తూ నేడు మధిరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ తెలిపారు ఈ సందర్భంగా ఓ ప్రకటనల ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని సంఘం తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు ఈ బిల్లు ముస్లింల మత స్వాతంత్ర్యం, వక్ఫ్ ఆస్తుల రక్షణపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉండటంతో, దాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ, ముస్లిం పెద్దలు, మస్జిద్ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు మధిర పట్టణం ముస్లిం మేధావులు అందరి యొక్క అభిప్రాయాన్ని తీసుకొని ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించి నేడు ఉదయం 10.30 గంటలకు మధిరలోని రాయపట్నం రోడ్డు నందుగల షాది ఖానా నందు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనైనది కావున ఇట్టి సమావేశానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై మీ యొక్క అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

## దొరన్న కాలనీలో
# మౌళిక వసతుల కల్పనకు కృషి

- ఖమ్మం ప్రకాష్ నగర్ లో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం
- దొరన్న కాలనీలో పెండింగ్ రోడ్లు పనులకు కోటి రూపాయలు మంజూరు
- ఖమ్మం నగరంలో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం, దొరన్న కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, మహా:** దొరన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం నగరంలో పర్యటించారు. ముందుగా ప్రకాష్‌నగర్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన తదుపరి ఖమ్మం నగర 58వ డివిజన్ దొరన్న కాలనీ లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దొరన్న కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, దొరన్న కాలనీలో కావలసిన మేరకు పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని పేదలకు దశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. దొరన్న కాలనీలో ప్రజలకు అవసరమైన అన్ని పనుల, వసతులను ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేసుకుంటామని అన్నారు. పేదల కోసం ప్రతిపాదించిన ప్రతి పని పూర్తయ్యేందుకు ఎంపీతో కలిసి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, గత 16 నెలలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సి.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ దొరన్న కాలనీలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మంత్రి రోడ్డు నిర్మాణ పనులు, డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం నలుమూలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం, వెలుగుమట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి చేపట్టారని మేయరు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, 58వ డివిజన్ కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీ ఉల్లా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.




## ముఖేష్ పుట్టినరోజు సందర్భంగా
# అన్నదాన కార్యక్రమం



**మధిర, మహా:** మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మువ్వా రామకృష్ణ లక్ష్మీ కుమారుడు ముఖేష్ (అమెరికా) పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని ఆర్కె ఫౌండేషన్, ఆదరణ ఫౌండేషన్ అనాధాశ్రమంలోని అనాధలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముఖేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. మువ్వా రామకృష్ణ సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తన వంతు సామాజిక సేవ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం నిర్వహించడం అభినందనీయ విషయమని మునుముందు వారు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలని వారు కోరారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల వారి పుట్టినరోజులు పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం వంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు, మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, దాచేపల్లి ముత్యాలు,వేములపల్లి శ్రీనివాసరావు, మధిర పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, ఒట్టే సైదులు, దొడ్డ శ్రీనివాసరావు, కుంచం కృష్ణ రావు, చల్లా సత్యనారాయణ,మాచర్ల శ్రీనివాసరావు,ఏలూరు దుర్గ ప్రసాద్, కోన నరసింహారావు, వేముల నవీన్ కుమార్, బాహటం వనజ, నేరెళ్ల శ్రీనివాసరావు, బాహటం శ్రీనివాసరాజు, కష్టాల సతీష్, గాలి ప్రసాద్, దాచేపల్లి రాము, చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్), నకిరికంటి గోవింద్, చెడే అయ్యప్ప,ఎస్ కే జానీ తదితరులు పాల్గొన్నారు.

## కస్టడి నిందితుడి కి గాయాలపై విచారణ చేయాలి



**కారేపల్లి, మహా:** అనుమానస్పద మృతి కేసులో పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు గుగులోత్ శంకర్ శరీరంపై ఉన్న గాయాలపై విచారణ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం కారేపల్లిలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మాణిక్యారం రూప్లాతండాలో భూక్యా హరిదాస్ అనుమానస్పద మృతి కేసులో నిందితుడైన గుగులోత్ శంకర్ పట్ల పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. సుప్రింకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం నిందితుడిని విచారణ చేయలేదని, గ్రామంలోని పాఠశాల వద్దకు పిలిపించి కుటుంబ సభ్యులకు తెల్పకుండా జీపులో కామేపల్లి పోలీస్ స్టేషన్ తరలించారన్నారు. బాధితుడు వెన్నుపూస, తొంటికి తీవ్ర గాయాలైనట్లు కుటుంబ సభ్యులు తెల్పుతున్నారన్నారు. శంకర్‌కు శరీరంపై ఉన్న గాయాలపై పోలీసులు చెప్తుతున్నకారణాలు అసంబద్ధంగా ఉన్నాయన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న గుగులోత్ శంకర్‌కు తగిలిన గాయాలపై పోలీసులు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేయాలని, దోషులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శంకర్‌కు మెరుగైన వైద్య సేవలు అందేలా పోలీసులు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ పోలీసు స్టేషన్లలో పలుకుబడిలేని వారిపై ప్రతాపం చూపుతున్న ఘటనలు వెలికివస్తున్నాయన్నారు. వీటిలో నిఘా ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు అజ్మీర శోభన్‌నాయక్, బానోత్ బన్సీలాల్, నాయకులు మాలోత్ బాలు, మాలోత్ శ్రీను, దారావత్ వినోత్, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే
# జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ లక్ష్యం

- రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న బిజెపి కుతంత్రాలను తిప్పి కొట్టాలి
- ప్రభుత్వ పథకాలను ముమ్మరంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న నాయకులు




**బోనకల్, మహా:** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు.శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం,గోవిందాపురం ఎల్,గార్లపాడు గ్రామాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,నివాళులర్పించి పాదయాత్ర ప్రారంభించారు,

అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావులు మాట్లాడుతూ అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు, గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ చిర్రా ఆదిలక్ష్మి,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేసి ప్రమీల,మాజీ సర్పంచ్ లు నన్నక నాగేశ్వరావు,ఉమ్మినేని బాబు, లక్ష్మీపురం గ్రామ అధ్యక్షుడు మర్రి రామారావు,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్,భూక్య బద్రునాయక్, క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వర్లు,గాంధీ పదం నియోజకవర్గ కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు,మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జనప్రియ కుమార్,యంగళ గౌతం,ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,ఆయా గ్రామ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.